ఊరూరా బీఆర్ఎస్ జోరు

- సీఎం కేసీఆర్‌తోనే అభివృద్ధి, సంక్షేమం
- ఎన్నికల హామీలన్నీ నెరవేర్చుతాం
- ప్రజల్లో ఉండే నాయకుడిని ఎన్నుకోవాలి
- అందుబాటులో ఉంటా ఆశీర్వదించండి
- బీఆర్ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్

సదాశివపేట : 1వ వార్డులో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్ సతీమణి అరుణ

కొండాపూర్/ కంది/ సదాశివపేట, నవంబర్ 17 : ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటానని సంగారెడ్డి బీఆర్ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం కొండాపూర్ మండలంలోని గంగారం, సీహెచ్ గోప్లారం, తేర్పోల్, ఎదురుగూడెం, తమ్మలిభాయాతండా, హరిదాస్‌పూర్, జాలాగుట్ట, పెద్దమ్మగడ్డతండాలోఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ఎన్నికల్లో తాను ఓడినా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరించానన్నారు. సేవకుడిగా ఉంటున్న తనకు ఎన్నికల్లో ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. సీఎం కేసీఆర్ సారథ్యంలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతులకు ఇస్తున్న రైతుబంధు ఆర్థికసాయాన్ని ఎకరానికి రూ.16 వేలకు ఇస్తామని, రూ. 400 గ్యాస్ సిలిండర్ పంపిణీ, సౌభాగ్య లక్ష్మి కింద మహిళకు రూ.3వేల భృతి, ఆసరా పింఛన్ల పెంపు, రేషన్‌కార్డు ఉన్న కుటుంబానికి సన్నబియ్యం, ప్రతి కుటుంబానికి రూ. 5 లక్షల బీమా కల్పించనున్నట్లు చింతా ప్రభాకర్ తెలిపారు.

అందుబాటులో ఉండే నాయకుడు చింతా ప్రభాకర్

★ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి

ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడు చింతా ప్రభాకర్ అని సీడీసీ చైర్మన్ బుచ్చిరెడ్డి అన్నారు. సంగారెడ్డి ఎమ్మెల్యే జగ్గారెడ్డి మోసపూరిత రాజకీయం చేశారని, అయన గెలిచిన ఐదేండ్లు గడిచినా ప్రజలను పట్టించుకోలేదని విమర్శించారు. కొండాపూర్ మండల ప్రజలకు అందుబాటులో ఉండని వ్యక్తులకు ఓటేయొద్దని సూచించారు. సంగారెడ్డిలో బీఆర్ఎస్ విజయం ఖాయమన్నారు. సీఎం కేసీఆర్ బలపరిచిన వ్యక్తి చింతా ప్రభాకర్‌కు ఓటేసి గెలిపించాలని కోరారు. కొండాపూర్ మండలంలోని వివిధ గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించి, చింతా ప్రభాకర్‌ను గెలిపించాలని కోరారు. ప్రచార కార్యక్రమంలో ఎన్నికల పరిశీలకులు తిరుపతిరెడ్డి, ఆత్మకూర్ నగేశ్, జడ్పీటీసీ పద్మావతీపాండురంగం, వైస్ఎంపీపీ లక్ష్మీరాం చందర్, సర్పంచ్‌ల ఫోరం మండలాధ్యక్షుడు రుక్ముద్దీన్, రైతుబంధు మండలాధ్యక్షుడు మల్లేశం, సర్పంచ్‌లు షఫీ, మమత, నర్సింహులు, ఎంపీటీసీ గీతామోహన్‌గౌడ్, బీఆర్ఎస్ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి నర్సింహారెడ్డి, మాజీ ఎంపీపీ యాదయ్య, ఎంపీటీసీలు శ్రీనివాస్‌గౌడ్, రాందాస్, సొసైటీ చైర్మన్ రాజు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మ్యాకం విఠల్, నాయకులు జగదీశ్వర్, నగేశ్, సత్యానందం, మల్లాగౌడ్, గోవర్ధన్‌రెడ్డి, రామాగౌడ్, ఇంద్రారెడ్డి, రఘునాథ్‌రెడ్డి, ప్రభుదాస్, నాగయ్య, ఇప్ప నర్సింహారెడ్డి, ప్రభుస్వామి, రవి, భాస్కర్, శేఖర్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం

కంది మండలంలో బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం జోరుగా కొనసాగుతున్నది. బీఆర్ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్‌కు మద్దతుగా మక్త అల్లూర్ గ్రామంలో సర్పంచ్ నాగరాజు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ కార్యకర్తలు గ్రామంలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ప్రభుత్వ పథకాలు, ఎన్నికల మ్యానిఫెస్టో ఓటర్లకు విన్నవించారు. ఈ నెల 30న జరిగే పోలింగ్‌లో కారు గుర్తుకే ఓటు వేసి చింతా ప్రభాకర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

బీఆర్ఎస్‌లో చేరిన కంబాలపల్లి గౌడ సంఘం నాయకులు

సదాశివపేట మండలంలోని కంబాపల్లి గ్రామ గౌడ సంఘం సభ్యులు బీఆర్ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్‌కు సంపూర్ణ మద్దతు తెలిపారు. క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ అభ్యర్థి ప్రభాకర్ సమక్షంలో గౌడ సంఘం సభ్యులు గులాబీ కండువా కప్పుకున్నారు. గౌడ సంఘం సభ్యులు మాట్లాడుతూ చింతా ప్రభాకర్‌ను భారీ మెజార్టీతో గెలిపిస్తామన్నారు. బీఆర్ఎస్‌లో చేరినవారిలో గౌడ సంఘం నాయకులు ఆగమయ్యగౌడ్, ప్రభుగౌడ్, నిర్మలగౌడ్, రాజుగౌడ్, శ్రీశైలంగౌడ్, లక్ష్మీగౌడ్, నరేందర్‌గౌడ్, రాములుగౌడ్, జంగయ్యగౌడ్, మనీశ్‌గౌడ్, శేఖర్‌గౌడ్ ఉన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీహరి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఆంజనేయులు, గ్రామాధ్యక్షుడు సుధీర్‌రెడ్డి, గౌడ సంఘం అధ్యక్షుడు అశోక్‌గౌడ్, ఉప సర్పంచ్ సుభాష్ తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం..

సదాశివపేట పట్టణంలోని 1వ వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్ సతీమణి అరుణ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సీఎం కేసీఆర్‌తోనే అభివృద్ధి సాధ్యమని, ప్రతిపక్షాల మోసపూరిత మాటలు నమ్మొద్దన్నారు. ప్రతి ఇంటి తలుపు తట్టి ఓటర్లను పలకరించి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి పనులను వివరించారు. ప్రతిపక్ష నాయకులు మోసపూరిత హామీలతో వస్తున్నారని, వాటిని నమ్మి ఓటు వేయవద్దని కోరారు. బీఆర్ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ జయమ్మ, కౌన్సిలర్ పిల్లోడి విశ్వనాథం ఉన్నారు.

కొండాపూర్‌లో మాట్లాడుతున్న చింతా ప్రభాకర్

కొండాపూర్ : తేర్పోల్‌లో బీఆర్ఎస్ నేతల ప్రచారం

కంది : మక్త అల్లూర్‌లో ప్రచారం చేస్తున్న నాయకులు

కొండాపూర్ : ఎన్నికల ప్రచార ర్యాలీలో కోలాటం ఆడుతున్న మహిళలు



సదాశివపేట : బీఆర్ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన కంబాలపల్లి గౌడ సంఘం సభ్యులు

తొలిమెట్టుతో అభ్యాసనం

సంగారెడ్డి కలెక్టరేట్, నవంబర్ 17 : ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహిస్తున్న తొలిమెట్టు కార్యక్రమంతో విద్యార్థుల్లో అభ్యాసన సామర్థ్యాలు పెరుగుతాయని తారా ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రత్నప్రసాద్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో తొలిమెట్టు కార్యక్రమాన్ని అమలు చేయడానికి తారా ప్రభుత్వ కళాశాల విద్యార్థులు ముందుకు వచ్చారని తెలిపారు. తమ విద్యార్థులు ప్రాథమికస్థాయి విద్యార్థులకు విద్యాబోధన చేయనున్నారని ప్రిన్సిపాల్ రత్నప్రసాద్ వివరించారు. శుక్రవారం కళాశాల విద్యార్థులకు తెలిమెట్టు కార్యక్రమానికి సంబంధించిన నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలు పెంపొందించడానికి ప్రభ్వుం తొలిమెట్టు చేపట్టిందన్నారు. ప్రాథమిక పాఠశాలల్లో 5వ తరగతి వరకు విద్యార్థులల్లో సామర్థ్యాలను పెంపొందించడానికి 160 మంది డిగ్రీ విద్యార్థులు ప్రతి శనివారంపాఠశాలలకు వెళ్లి విద్యాబోధన చేస్తారన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు వెంకటేశం, జగదీశ్వర్, అభిజిత్, శివదీప్తి తదితరులు పాల్గొన్నారు.

నియామక పత్రాలు ప్రదర్శిస్తున్న తారా కళాశాల విద్యార్థులు

Format C-1
(for Candidate to publish in Newspapers, TV)

Declaration about criminal cases

(As per the judgment dated 25 th September, 2018 of Hon'ble Supreme Court in WP(Civil) No.536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate: **KRANTHI KIRAN CHANTI H.No:1-28/2, NEAR GOVERNMENT HIGH SCHOOL POTHULABOGUDA VILLAGE, VATPALLY MANDAL, SANGAREDDY DISTRICT, TELANGANA-502269.**

Name of political party: **BHARAT RASHTRA SAMITHI**

Name of Election: **GENERAL ELECTIONS TO TELANGANA LEGISLATIVE ASSEMBLY-2023**

*Name of Constituency: **36-ANDOLE(SC)**

I **I KRANTHI KIRAN CHANTI** (name of candidate) a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending Criminal Cases

Sl. No.	Name of Court	Case No. and dated	Status of case(s)	Section(s) of Acts concerned and brief description of offence(s)
1.	CC.No: 2805 of 2016, Secunderabad Dated: 22.09.2023	Cr.No: 385 of 2012 P.S. Bowenpally Secunderabad	-PENDING-	U/s. 384, 420, 468, 471, 500, 501-b,506 r/w 120B IPC Publication of News item against the defector complainant.

(B)Details about cases of conviction for criminal offences

Sl. No.	Name of Court & date(s) of Order(s)	Description of offence(s) & punishment imposed	Maximum punishment imposed
-NA-	-NA-	-NA-	-NA-

*In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the electionconcerned in place of name of constituency.

Sd/- Signature of Candidate
KRANTHI KIRAN CHANTI